# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 07 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


## బ్యాంకు దోపిడీకి విఫలయత్నం..



2



## కేటీఆర్‌పై అందుకే

# అక్రమ కేసులు

### ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, జనవరి6(నినాదం న్యూస్):** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అరాచకాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి విమర్శలు గుప్పించారు. ప్రజల తరఫున ఎవరు తమ గళం వినిపించినా ప్రభుత్వం వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నదని ఆమె మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రేవంత్ సర్కారు ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నదని, అందుకే ఆయనపై తప్పుడు కేసులు

మిగతా 2లో

## కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో

# ఎన్నికల బాండ్లు ఇచ్చింది

### మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, జనవరి6(నినాదం న్యూస్):** గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారం. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఫార్ములా-ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు. ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును

మిగతా 2లో

# పాతబస్తీ మెట్రో ట్రైన్ లైన్‌క్లియర్

## వారందరికీ పరిహారం చెక్కులు



**హైదరాబాద్, జనవరి6(నినాదం న్యూస్):** హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో ట్రైన్ కూ చుక్‌చుక్ అని వెళ్లడానికి లైన్ క్లియర్ అవుతోంది. ఇన్నాళ్లు రెండడుగులు ముందుకి, మూడడుగులు వెనక్కి అన్నట్లు సాగిన వ్యవహారంలో కీలక ముందడుగు పడింది. ఈ ప్రాంతంలో మెట్రో విస్తరణలో ఆస్తులు కోల్పోతున్నవారికి చెక్కులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీంతో.. ఆ ఆస్తులు ఇకపై.. హైదరాబాద్ మెట్రోకు సొంతం కానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో భాగ్యనగరంలో మెట్రో మూడో దశ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా.. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణ గుట్ట మార్గంలో భూ సేకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. పాత నగరానికి మెట్రో విస్తరించాలని, అక్కడి చారిత్రక ప్రాంతాలకు పర్యాటకుల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. దాంతో పాటే..

మిగతా 2లో



వివరాలు 2లో

## గిన్నిస్ వరల్డ్ రికార్డులో

# తెలంగాణ డ్రిల్ మ్యాన్..

### ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలకు దక్కిన ఘనత..

## కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది

(మొదటిపేజీ తరువాయి..)

ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావించారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని' ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్‌ని కోరారు.

## బ్యాంకు దోపిడీకి విఫలయత్నం..

### ● భార్యాభర్తలు సహా ఐదుగురి అరెస్ట్

**వనపర్తి, జనవరి6(నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా అమరచింతలోని యూనియన్ బ్యాంక్‌లో దొంగతనానికి ప్రయత్నించిన భార్యాభర్తలు, వారికి సహకరించిన మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి బ్యాంకులోని డిజిటల్ వీడియో రికార్డర్, హ్యుండాయ్ క్రెటా కారును స్వాధీనం చేసుకున్నారు. 2024 డిసెంబర్ 30న అమరచింత యూనియన్ బ్యాంకు మేనేజర్, సిబ్బంది బ్యాంకు తెరిచినప్పుడు స్ట్రాంగ్ రూమ్ హ్యాండిల్ విరిగిపోవడం, బాత్ రూం పక్క కిటికీ అద్దాలు పగిలిపోవడం, సీసీటీవీ కెమెరాల డీవీఆర్ వైర్లు కత్తిరించి ఉన్నాయి. కిటికీల ఐరన్ గ్రిల్స్ ఊడిపోయాయి. దీంతో అప్రమత్తమైన మేనేజర్ స్ట్రాంగ్ రూమ్ తెరిచి చూడగా నగదు, బంగారం ఆభరణాలు, ఇతర డాక్యుమెంట్లు అలాగే ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళలో బ్యాంకులో చొరబడి దొంగతనం చేయాలని ప్రయత్నించారు. ఇందుకోసం సీసీటీవీ కెమెరాల్లో తమ ఫోటోలు నిక్షిప్తం కాకుండా డిజిటల్ వీడియో రికార్డర్ వైర్లు కత్తిరించి డీవీఆర్ ఎత్తుకెళ్లారు. దాని విలువ రూ.8,000 ఉంటుందని పోలీసులు తెలిపారు. పసుల అంకిత అనే మహిళ బీటెక్ పూర్తి చేసింది. పెండ్లికి ముందు దక్షిణ మధ్య రైల్వేలో టికెట్ కౌంటర్ మేనేజర్ జాబ్ ఇప్పిస్తానని సాయి నివాస్ అనే వ్యక్తి పసుల అంకిత వద్ద రూ.5 లక్షలు తీసుకున్నాడు కానీ, ఉద్యోగం ఇప్పించలేదు. దీంతో మోసపోయానని భావించిన పసుల అంకిత తన ఉద్యోగం తాను చేసుకుంటూ బతుకుతున్నది. ఈ క్రమంలో జల్సాలకు అలవాటు పడింది. తన జల్సాలకు వేతనం సరిపోవడం లేదు కనుక తాను మోసపోయినట్లే ఇతరులను తానూ మోసగించింది. గద్వాలకు చెందిన ముగ్గురు వ్యక్తుల నుంచి (ఒక్కొక్కరి నుంచి రూ.6లక్షలు) రూ.18 లక్షలు తీసుకుని జల్సాగా గడిపింది. గోవా, బెంగళూర్‌ల్లో టూర్లు వేసింది. 2022లో రాచాల జగదీశ్వర్‌రెడ్డితో ఆమె పెండ్లి జరిగింది. తర్వాత తన భర్త కట్టిన ఇంటికి, పెండ్లికి అప్పు అయ్యింది. దీనికి తోడు గతంలో మోసపోయిన ముగ్గురు గద్వాల వాసులు ఆమెపై గద్వాల టౌన్, ఐయిజ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేశారు. తాను తప్పు చేశానని, వారికి ఎలాగైనా డబ్బు చెల్లించాలని ఆమె కోరడంతో భర్త అంగీకరించాడు. అంత డబ్బు ఎక్కడ దొరుకుతుంది అని ఇద్దరు చర్చోపచర్చలు జరిపి బ్యాంకు దోపిడీకి ప్లాన్ చేశారు.

ఇందుకోసం పసుల అంకిత, ఆమె భర్త రాచాల జగదీశ్వర్ రెడ్డితోపాటు రాచాల భాస్కర్ రెడ్డి, మంద నాగరాజు, గణేశ్ రంగంలోకి దిగారు. రాచాల భాస్కర్‌రెడ్డి, మంద నాగరాజు, గణేశ్‌లకు డబ్బాశ చూపారు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం పసుల అంకిత హ్యుందాయ్ క్రెటా కారులో గద్వాల, నారాయణపేట, మరికల్ ప్రాంతాల్లోని బ్యాంకులను పరిశీలించారు. అక్కడ బ్యాంకు దోపిడీ చేయడానికి వీలు కాదని తెలిపోవడంతో 2024 డిసెంబర్ 27వ తేదీ రాత్రి అమరచింత మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో దొంగతనం చేయాలని ప్రయత్నించారు. బ్యాంకు వెనుక కిటికీ గ్రిల్స్ తొలగించి లోపలికి ప్రవేశించారు. బ్యాంకు లాక్ స్ట్రాంగ్ రూమ్ తలుపును తమతో తెచ్చుకున్న గడ్డపార, మంకీ స్పానర్, ఐరన్ పైప్‌తో పగలగొట్టడానికి చేసిన ప్రయత్నం ఫలించలేదు. తమ ప్రయత్నం విఫలం కావడంతో సీసీటీవీ కెమెరాల ద్వారా దొరికిపోతామని భావించి సీసీటీవీ కెమెరాలకు అనుసంధానించిన డిజిటల్ వీడియో రికార్డర్ (డీవీఆర్) ఎత్తుకెళ్లారు. కానీ, బ్యాంకులో బంగారం, నగదు, డాక్యుమెంట్లు, ఇతర వస్తువులు అలాగే ఉన్నాయి. నేరస్తులను పట్టుకోవడానికి వనపర్తి ఐపీఎస్ అధికారి రావుల గిరిధర్, డీఎస్పీ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఆత్మకూర్ సీఐ శివకుమార్, అమరచింత ఎస్ఐ సురేశ్, సీసీఎస్ విభాగం సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. టెక్నాలజీ సాయంతో తనిఖీ చేస్తున్నారు. ఈ నెల ఐదో తేదీ మధ్యాహ్నం రెండు గంటల సమయంలో అమరచింతలోని భగత్‌సింగ్ విగ్రహం వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. హ్యుందాయ్ క్రెటా కారులో వెళుతున్న ఐదుగురు నిందితులు పారిపోవడానికి ప్రయత్నించారు. వారిని పట్టుకుని విచారించగా నేరం అంగీకరించారని వనపర్తి ఎస్పీ తెలిపారు.

# పాతబస్తీ మెట్రో ట్రైన్ లైన్‌క్లియర్

(మొదటిపేజీ తరువాయి..)



ఆ ప్రాంతాన్ని మిగతా నగరంతో మెట్రో ద్వారా అనుసంధానించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

**చదరపు గజానికి రూ. 81 వేల పరిహారం**

ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు నిర్మించనున్న 7 కిలోమీటర్ల మెట్రో రైలు మార్గంలో ఇప్పటివరకు 1,100కు పైగా ప్రభావిత ఆస్తులను అధికారులు గుర్తించారు. వీటి స్వాధీనానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేయడంతో, ఆయా ఆస్తుల యాజమానులతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ చర్చలు జరిపింది. ఆస్తులను అప్పగించిన వారికి చదరపు గజానికి రూ.81 వేలు ఇచ్చేందుకు అధికారులు నిర్ణయించగా.. యజమానులతో సంప్రదింపులు జరుపుతున్నారు. దీనిలో భాగంగా.. ఇప్పటికే ఆస్తులను స్వాధీనం చేసేందుకు అనుమతి పత్రాలు సమర్పించిన 169 మందికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం కింద చెక్కుల్ని అందజేయనుంది. ఆస్తుల యజమానులకు.. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ చెక్కుల్ని అందజేయనున్నారు.

**చెక్కులు ఇచ్చాక కూల్చివేతలు షురూ**

ఆస్తుల స్వాధీనానికి అనుమతి పత్రాలు సమర్పించి, నష్టపరిహార చెక్కుల్ని అందుకున్న తర్వాత.. ఆయా స్థలాల్లోని నిర్మాణాల్ని కూల్చే పనుల్ని ప్రారంభించనున్నట్లు హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో అథారిటీ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. భూసేకరణ చట్టం ప్రకారమే స్థలాల సేకరణ, నష్టపరిహారం చెల్లింపులు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. కాగా.. ఈ ప్రాంతంలోని మతపరమైన, సున్నిత ప్రాంతాలకు ఎలాంటి హాని కలగకుండానే మెట్రో నిర్మాణం చేపడతామని ప్రకటించిన మెట్రో రైల్ నిర్మాణంతో ఓల్డ్ సిటీకి కొత్త అందాలు వస్తాయన్నారు. దీనితో పాటు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, పాత నగరం కాలుష్య రహితంగా తయారవుతుందని ఆయన తెలిపారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డులో తెలంగాణ డ్రిల్ మ్యాన్..

### ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలకు దక్కిన ఘనత..



**హైదరాబాద్, జనవరి6(నినాదం న్యూస్):** యాదాద్రి జిల్లా అడ్డగూడూరుకు చెందిన క్రాంతి కుమార్ నిరుపేద కుటుంబంలో జన్మించాడు. తండ్రి పనికెర సత్తయ్య తాపీ మేస్త్రి, తల్లి వ్యవసాయ కూలీగా ఉన్నారు. క్రాంతి కుమార్ సూర్యాపేటలో ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో ఇంటి నుండి పంపే డబ్బుల కోసం ఎదురు చూడకుండా మిర్చి బండి వద్ద పనిచేసేవాడు. ఈ క్రమంలోనే ఎవరికీ సాధ్యంకాని పనులు చేయాలన్న భావనతో ఇంటర్ నుంచే చిన్న చిన్న ప్రదర్శనలు సాధన చేస్తుండేవాడు. ప్రధానంగా వేడివేడి నూనెలోంచి బజ్జీలను తీయడం, ముక్కులో మొలలు (సీలలు) కొట్టుకోవడం వంటివి సాధన చేస్తుండేవాడు. వీటిని కాలేజీలో, ఇతర చోట్ల ప్రదర్శించడం ప్రారంభించాడు. ముక్కులో నాలుగు ఇంచుల డ్రిల్ (గోడలను రంధ్రాలు చేసే మిషన్) వేసుకోవడం, మేకులను కొట్టుకోవడం వంటి ప్రదర్శనలు చేశాడు. ప్రధానంగా 2011లో ఇండియాస్ గాట్ టాలెంట్ షోలో క్రాంతి ప్రదర్శించిన విన్యాసాలతో వెలుగులోకి వచ్చాడు.

**దేశ విదేశాల్లో ప్రదర్శనలు..**

క్రాంతి తన అసాధారణ సాహసాలు, అపార ధైర్యంతో రాష్ట్రంలో పలు వేదికలపై విన్యాసాలు ప్రదర్శించి అందరి మన్ననలు పొందుతూ, "డ్రిల్ మ్యాన్" పేరుతో ప్రసిద్ధి పొందాడు. అమెరికా, మలేషియా, సింగపూర్, స్పెయిన్, ఇటలీలోనూ విన్యాసాలు ప్రదర్శించి రికార్డులు సృష్టించాడు. 2024 ఫిబ్రవరిలో ఇటలీలోని మిలాన్ నగరంలో ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలు ప్రదర్శించాడు. నాలుగు ప్రదర్శనలు చేసి అన్నింటా సత్తా చాటి ఒకేసారి నాలుగు రికార్డులు సాధించాడు. మొదటిది– 60 సెకన్లలో 57 టేబుల్ ఫ్యాన్లను నాలుకతో ఆపి ఔరా అనిపించాడు. రెండవది కత్తులను గొంతులో పెట్టుకుని తాడు సాయంతో 1,944 కిలోల బరువున్న వాహనాన్ని ఐదు మీటర్ల మేర లాగి రెండో రికార్డు సాధించాడు. 60 సెకన్లలో 22 సార్లు నాలుగు అంగుళాల మేకులను ముక్కులో కొట్టుకోవడం మూడో రికార్డు సాధించాడు. నాలుగు రికార్డ్ 300 డిగ్రీల వేడి నూనెలో 60 సెకన్లలో 17 చికెన్ ముక్కలను బయటకు తీశాడు. ఒకే వేదికపై నాలుగు ప్రదర్శనలు చేసి నాలుగు వరల్డ్ రికార్డులను సాధించాడు. క్రాంతి కుమార్ చేసిన సాహసాలు ఇప్పటివరకు ప్రపంచంలో ఎవరూ చేయక పోవడంతో గిన్నిస్ వరల్డ్ రికార్డు సంస్థ ఆయనకు తన బుక్‌లో చోటిచ్చింది. ఇటీవల ఆ సంస్థ నిర్వాహకులు క్రాంతికుమార్‌కు అవార్డులు ప్రదానం చేశారు. క్రాంతి కుమార్ సాధించిన నాలుగు వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డుల పట్ల అడ్డగూడూరు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇది నిజంగా అపూర్వమైన సాహసం కొందరు ప్రశంసిస్తున్నారు. తమ గ్రామానికి కాదు దేశానికే పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చాడని క్రాంతి కుమార్ స్నేహితులు చెబుతున్నారు.

# కేటీఆర్‌పై అందుకే అక్రమ కేసులు

(మొదటిపేజీ తరువాయి..)

పెట్టి వేధిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం తమపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ప్రజల హక్కుల కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.12 వేలకు తగ్గించి రైతులను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందని కవిత విమర్శించారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## రైతుల సంక్షేమం కోసం బడ్జెట్ లో 35% కేటాయింపు - శంషాబాద్ ఎయిర్పోర్ట్ పక్కన హోల్సేల్ మెగా మార్కెట్ త్వరలో నిర్మాణం - జనవరి 26న సేద్యం చేస్తున్న ప్రతి ఎకరాకు 12 వేలు రైతు అకౌంట్లో వేస్తాం - వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**చేవెళ్ల జనవరి 06 (నినాదం న్యూస్):**
రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, దేశంలో రైతుల కోసం 35% బడ్జెట్ ను కేటాయించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్సే అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని జిల్లా సహకార సంఘం 75 లక్షల రూపాయలతో నిర్మించిన గోదాము దుకాణాలు, జిల్లా సహకార సంఘం చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అధ్యక్షతన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం షాబాద్, మొయినాబాద్ మండలాల సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పీసరి సురేందర్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథిగా శాసనసభ స్పీకర్ గౌరవనీయులు శ్రీ గడ్డం ప్రసాద్,వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు గౌరవ తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ పట్నం గౌరవ మహేందర్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య మాజీ ఎంపీ గౌరవ శ్రీ గడ్డం రంజిత్ రెడ్డి, మాజీ ఎం ల్ సి గౌరవ యాదవ రెడ్డి , జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహ రెడ్డి చేవెళ్ల నియోజవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్య నారాయణ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సమస్యల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడెంలో ఈసీ వాగుపై రూ.5కోట్లతో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించారు. తర్వాత ఏట్ల ఎర్రవెల్లిలో ఈజీ వాగుపై రూ.2 కోట్లతో చేపట్టిన నూతన బ్రిడ్జికి శంకుస్థాపన చేయడంతో పాటు సీసీ రోడ్డు, బీసీ భవనాన్ని ప్రారంభించారు. అక్కడి నుంచి షాబాద్ మండలం సర్దార్ నగర్ వెళ్లి అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం సర్దార్ నగర్ మార్కెట్ యార్డు చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ జంగయ్య, పాలకవర్గం ప్రమాణస్వీకరోత్సవంలో పాల్గొన్నారు. ఈ తర్వాత మక్తగూడంలో ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల నాగేశ్వ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం బడ్జెట్లో 35 శాతం నిధులు కేటాయించిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతుభరోసాకు రూ.7,626 కోట్లు, రైతు బీమాకు రూ.3 వేల కోట్లు కేటాయించామని చెప్పారు. అంతేకాదు రైతులు వ్యవసాయానికి వాడే అన్నిరకాలు పరికరాలు, యంత్రాలను సబ్సిడీపై అందజేస్తామని హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా కూరగాయలు, పూలు, పండ్ల తోటలకు అనువైన ప్రాంతమని, రైతులు నూతన పద్దతుల్లో పంటలు సాగు చేయాలని సూచించారు. ఇప్పటికే ఉన్న వ్యవసాయ మాట్లను అభివృద్ధి చేయడంతో పాటు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పక్కన రూ. వెయ్యి కోట్ల నుంచి రూ.2 వేల కోట్లతో హోల్సేల్ మెగా మర్కెట్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. ప్రతిపక్షాలు అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ను ఎంత పెట్టినా.. అబాసుపాలు చేసే ప్రయత్నం చేసినా.. చిరునవ్వుతోనే హుందాగా సభను నడిపి దేశంలోనే మంచి స్పీకర్గా గుర్తుంపు తెచ్చుకున్నారని కొనియాడారు. అలాంగ్ గొప్ప నాయకుడిని ఇచ్చిన రంగారెడ్డి ప్రజలకు థాంక్స్ చెప్పారు. ఎలాంటి సహకారమైనా అందిస్తా అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ చేవెళ్ల నియోజకర్గంలోని రైతులు, వ్యవసాయ మార్కెట్లకు తన వంతుగా ఎలాంటి సహకారమైనా చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారని, ఇందులో భాగంగానే వ్యవసాయ మార్కెట్లను అభివృద్ధి చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాతూ గుడి మాల్కాపూర్ మార్కెట్ను రింగ్ రోడ్డుకు మార్చాలని కోరారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు.మొయినాబాద్లో మార్కెట్ ఏర్పాటు చేయండి మొయినాబాద్ మండలంలోని మార్కెట్ను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి పామెన భీమ్ భరత్, ఎమ్మెల్యే కాలె యాదయ్య.. మంత్రి తుమ్మల నాగేశ్వర రావును కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొయినాబాద్, షాబాద్ మండలాలకు కలిపి ఒకే మార్కెట్ ఉన్నందున రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పైగా దూరం కూడా అవుతోందన్నారు. మొయినాబాద్ ప్రాంతంలో రైతులు ఎక్కువగా కూరగాయలు, ఆకుకూరలు, పూలు పండిస్తామని, ఈ మేరకు మార్కెట్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. స్పందించిన మంత్రి తప్పకుండా సీఎం దృష్టికి తీసుకెళామని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, రాష్ట్ర నాయకులు ఉదయ మోహన్ రెడ్డి.డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పడాల రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, గుడి మల్కాపూర్ వైస చైర్మన్ కావలి చంద్ర శేఖర్, డైరెక్టర్ పాండు, నాయకులు పట్లోళ్ల హన్మంత్ రెడ్డి, రాంచంద్రయ్య, పడాల ప్రభాకర్, ఆగిరెడ్డి, రాంరెడ్డి, జహంగీర్, శేఖర్ రెడ్డి, శంకర్, విగ్నేష్ గౌడ్, కార్తిక్ రెడ్డి, మధుసూదన్ గుప్తా, అంజన్ గౌడ్, పెద్దాళ్ల ప్రభాకర్, మంగళి యాదగిరి, కావలి శేఖర్ వివిధ మండలాల ఎంపిటిసిలు జడ్పిటిసిలు సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కాకినాడ పోర్టు సెజ్ కేసు

**- ఇది ముందు హాజరైన విజయసాయి - కెవి రావు ఎవరో తెలియదని వెల్లడి**



హైదరాబాద్ : కాకినాడ పోర్టు సెజ్కు సంబంధించిన కేసులో వైకాపా ఎంపీ విజయసాయి రెడ్డి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ విచారణ ముగిసింది. విచారణ అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరు గంటలపాటు అధికారులు ప్రశ్నించినట్లు చెప్పారు. మొత్తం 25 ప్రశ్నలు అడిగారన్నారు.'కేవీ రావు చేసిన ఆరోపణలపై నన్ను ప్రశ్నించారు. కేవీ రావు ఎవరో నాకు తెలియదు. వైకాపా హయాంలో కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్ (కేఎస్పీఎల్), కాకినాడ సెజ్ (కేసెజ్)ల్లోని రూ.3,600 కోట్ల విలువైన షేర్లను కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీ రావు) నుంచి బలవంతంగా లాగేసుకున్న కేసులో ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఎంపీ విజయసాయిరెడ్డికి గతంలోనే నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని సూచించింది. పార్లమెంట్ సమావేశాల కారణంగా ఆయన హాజరుకాలేదు. దీంతో మళ్లీ నోటీసులు ఇవ్వడంతో విజయసాయిరెడ్డి విచారణకు హాజరయ్యారు. ఆయన నా పేరు ఎందుకు చెప్పారో తెలీదు. ఆయన్ని నేనెక్కడా కలవలేదు. పలు విషయాలపై నన్ను అనేకమంది కలుస్తుంటారు. కాకినాడ సీ పోర్టుపై కేవీ రావుకు నేనెప్పుడూ ఫోన్ చేయలేదు. ఆయన్ని తిరుమల స్వామి వద్దకు రావాలని కోరుతున్నా. ఆయన ఫిర్యాదులు నిజమైతే వెంకటేశ్వరస్వామి ఎదుట చెప్పాలి. స్వామి సమక్షంలోనే నిజానిజాలు మాట్లాడుకుంటాం. మే నెలలోని కాల్ డేటా రికార్డ్స్ని తెప్పించండి. నేను కేవీ రావుకు ఫోన్ చేసినట్లు తేలితే చేసిన తప్పును అంగీకరిస్తాను. ఒకవేళ ఆయన చెప్పింది నిజమే అయితే.. ఇద్దర్నీ ఎదురెదురుగా కూర్చోబెట్టి విచారించండి. నేను ఎంపీని. నాకు ప్రభుత్వంలో జరిగేవి తెలీదు. ఈడీ అధికారులు అడిగినప్పుడు కూడా అదే చెప్పాను. శరత్ చంద్రరెడ్డితో నాకు బంధుత్వమే తప్ప వ్యాపార సంబంధాలు లేవు. కాకినాడ పోర్ట్స్ వ్యవహారంలో నాకు లుక్అవుట్ నోటీసులు వచ్చేంత వరకు నాకు తెలియదు. కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు తప్పని తేలితే అతడిపై పరువు నష్టం దావా వేస్తా' అని విజయసాయిరెడ్డి అన్నారు.

# హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువ

**ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు రాక**



హైదరాబాద్: హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. హైదరాబాద్ నగరంలో చెరువులు, పార్కులు ఆక్రమించి భవనాలు నిర్మించారంటూ ఎక్కువ శాతం ఫిర్యాదులు అందాయి. బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో సోమవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఇవాళ ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు అందాయి. వివిధ జిల్లాల నుంచీ పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో వాటిని స్వీకరించేందుకు అధికారులు నిరాకరించారు. తమ పరిధిలోకి ఆ ప్రాంతాలు రావంటూ వారిని పంపించేశారు. స్వీకరించిన 83 ఫిర్యాదులపై మూడు వారాల్లో చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు.మరోవైపు సంక్రాంతి నుంచి హైదరాబాద్లో హైడ్రా పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సంక్రాంతికి పోలీస్ స్టేషన్లు ప్రారంభం అయితే ఇకపై అక్కడ్నుంచే కార్యకలాపాలు నిర్వహించున్నారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు వంటి ఆక్రమణలపై ఫిర్యాదు చేయాలని భావిస్తే నేరుగా హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తి ఏర్పాట్లు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

# మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కేసు

**గురువారానికి వాయిదా వేసిన ధర్మాసనం**



న్యూఢిల్లీ: జర్నలిస్టుపై దాడి కేసులో సినీ నటుడు మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వాయిదా వేసింది. సోమవారం మోహన్ బాబు బెయిల్ పిటిషన్పై జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ అందుబాటులో లేకపోవడంతో మోహన్ బాబు తరపు న్యాయవాది ధర్మాసనాన్ని పాస్ ఓవర్ కోరారు. అయితే ఇందుకు న్యాయమూర్తులు అంగీకరించ లేదు. దీంతో కేసు విచారణను గురువారానికి వాయిదా వేశారు. కొద్దిసేపటి తర్వాత సుప్రీంకోర్టు వద్దకు ముకుల్ రోహత్గీ చేరుకున్నారు. బెయిల్ పిటిషన్పై విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ససేమిరా అన్న ధర్మాసనం.. గురువారానికి కేసు విచారణను వాయిదా వేసినట్లు తెలిపింది. గత సంవత్సరాంతంలో మంచు మోహన్ బాబు ఫ్యామిలీలో వివాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన రెండు తెలుగు రాష్టాల్లో పెను సంచలనం సృష్టించింది. ఆస్తి పంపకాల్లో తేడాలు రావడంతో మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య వివాదం చెలరేగింది. ఈ వివాదంలో మోహన్ బాబు, విష్ణు ఒక సైడ్ ఉండగా.. మనోజ్ మాత్రం మరో సైడ్ అయిపోయారు. ఈ నేపథ్యంలో విష్ణు, మనోజ్ మధ్య తీవ్ర గొడవలు చోటు చేసుకున్నాయి. ఇద్దరూ పెద్దఎత్తున బౌన్సర్ల పెట్టి మరీ ఘర్షణకు దిగారు. అయితే డిసెంబర్ 10వ తేదీన హైదరాబాద్ జల్‌పల్లిలోని తన నివాసంలోకి మనోజ్‌ను రానీయకుండా మోహన్ బాబు ఆపేశారు. అదే ఇంట్లో తన కుమార్తె ఉండడంతో మనోజ్ పెద్దఎత్తున తన అనుచరులు, జర్నలిస్టులతో ఇంట్లోకి ప్రవేశించేందుకు యత్నించారు. గేట్లు బద్దలు కొట్టి మరీ లోపలికి వెళ్లారు. గేట్లు బద్దలు కొట్టుకుని మనోజ్ ప్రవేశించడంతో మోహన్ బాబు ఇంటి నుంచి బయటకు వచ్చారు. ఇదే సమయంలో ఓ టీవీ ఛానల్‌కు చెందిన జర్నలిస్టు ఆయన్ను ప్రశ్నించేందుకు ప్రయత్నించారు. దీంతో ఆగ్రహించిన మోహన్ బాబు.. రిపోర్టర్ వద్ద ఉన్న మైక్ లాక్కొని అతడిపైనే దాడి చేశారు. దీంతో జర్నలిస్టు తలకు తీవ్రగాయాలు అయ్యాయి. ఘటనపై బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అయితే పోలీసులు తనను అరెస్టు చేయకుండా ఆదే చాలంటూ తెలంగాణ హైకోర్టును మోహన్ బాబు ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతని పిటిషన్‌ను కొట్టివేసింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును మోహన్ బాబు ఆశ్రయించారు. కాగా, ఇవాళ జరగాల్సిన విచారణను అత్యున్నత న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది.

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు



దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సాముండా, సంతాల్‌లు, తిరుగుబాటు చేశారు. జల్, జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అన్నిరకాల దోపిడీ, పీడనలను ఎదిరించారు. అనేకసార్లు ఓటమి చెందినా తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితులలో, తమ అస్తిత్వం కోసం అలుపెరుగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తూనే ఉన్నారు. జీవన పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కళకళలాడు తుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు. ఆయా దేశాలలో కనీసపు చట్టాలు, హక్కులు కూడా లేవు. నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు, బొట్టు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటు, తరతరాలుగా భావి తరాలకు అందిస్తున్నారు. యేడాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ ఏప్రిల్‌లో ప్రచురించిన స్టేటస్ ఆఫ్ ఆదివాసీ లైవ్లీహుడ్ రిపోర్ట్, 2021 ప్రకారం, భారతదేశం లోని ఆదివాసీ జనాభా ఆదివాసీయేతర జనాభాతో పోలిస్తే పేద జీవన ప్రమాణాలను కలిగి ఉంది. దేశ జనాభాలో 8.6% మంది షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు) ఉన్నారు. వారిలో ఎక్కువ మంది 'కొండలు మరియు అడవులు' తెగలుగా వర్గీకరించ బడ్డారు. ఆదివాసీలు ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ఆదివాసీ సంఘాలు అధికంగా నివసించే ప్రాంతాలను గుర్తించాలని రాష్ట్రాన్ని ఆదేశిస్తుంది. ఈ ప్రాంతాలలో వారిని, వారి గుర్తింపును పెంపొందించడానికి, వారిని అభివృద్ధి ప్రక్రియలో ఏకీకృతం చేయాలని నిర్దేశిస్తుంది. ఆర్టికల్ 275 రాష్ట్రాలకు ఆర్థిక కేటాయింపులు చేయడానికి స్పష్టమైన నిబంధనలను చేస్తుంది. ఆర్టికల్ 275 కింద నిధులతో కేంద్ర మద్దతు ఉన్న గిరిజన ఉప ప్రణాళికలతో పాటు గిరిజన ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి అనేక నిర్దిష్ట కార్యక్రమాలు రూపొందించి అమలు చేయబడ్డాయి. అయితే, ఈ ప్రయత్నాల ఫలితాలపై చాలా తక్కువ సమాచారం అందుబాటులో ఉందని నివేదిక ఎత్తి చూపింది. మన దేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించ బడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. 1874లోనే ప్రత్యేక షెడ్యూల్డ్ జిల్లాల చట్టం చేయబడింది. 1917లో ఆదివాసీ తెగల నివాస ప్రాంతాలలో ఉమ్మడి భూమి హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తూ 2006లో చట్టం చేయబడింది. చట్టం ప్రకారం అటవీ భూమిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికీ 10 ఎకరాల వరకూ పట్టా ఇవ్వవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయపు భూముల నుంచి, అటవీ ప్రాంతం నుంచి నెట్టివేయ బడుతున్నారు. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 1/70 చట్టం అమలులో ఉన్నది. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎట్టి హక్కూ లేదు. ఉభయ తెలుగు రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించు కున్నారు. ఆదివాసీ తెగల వాయిద్య పరికరాలు, వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించి పోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచు కోని గిరిపల్లెలు నేటి ఉన్నాయి. విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తాండాల్లో నేటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్డు, తాగటానికి నీటి సౌకర్యం కూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికి పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసా చట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను

కొనసాగిస్తూనే ఉన్నాయి. తెలంగాణలో గత కేసిఆర్ ప్రభుత్వం వీరి స్వయం పరిపాలనే లక్ష్యంగా ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేసి ప్రత్యేక నిధులు కేటాయించింది. పోడు భూముల విషయంలోనూ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుంది కూడా. పోడు చేసుకుంటున్న ఆదివాసీలపై, పోడు భూముల్లో ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను అటవీశాఖ అధికారులు తొలగించడం, దాడులు చేయడం, తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం, తమ గుడిసెలు తొలగించవద్దంటూ అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేయడం అక్కడక్కడా చోటు చేసుకుంటు న్నాయి. 1/70, పీసా, అటవి హక్కుల చట్టం అమలు చేయాలని, ఏజెన్సీలో భూ దురాక్రమణపై కమిటీ వేయాలని,ఏజెన్సీ ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా కలిపి స్వయం పాలన కల్పించాలని, ట్రైబల్ సబ్‌ప్లాన్ నిధులు సంపూర్ణంగా ఆదివాసీలకే కేటాయించాలని, గొండు, కోయ వారికి పదో తరగతి వరకు వారి మాతృభాషలోనే బోధన చేయాలని, జిఓనెం.3ని అమలు చేయాలని ఆదివాసీలు చేసే డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తూ, గిరిజన అభివృద్ధికి ఇతోధిక సంక్షేమ కార్యక్రమాల అమలు అనివార్యంగా, అత్యవసరంగా చేయాల్సి ఉంది.

# భారత్‌లో హెచ్‌ఎంపీవీ కేసులు నమోదు

### అప్రమత్తం అయిన ఏపి ప్రభుత్వం - టాస్క్‌ఫోర్స్ నుంచి సలహాలు తీసుకోవాలని సూచన - అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి : భారత్‌లో హెచ్‌ఎంపీవీ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులను అప్రమత్తం చేసింది. వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల్లో కేసులు నమోదైన విషయాన్ని గుర్తు చేస్తూ.. అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. హెచ్‌ఎంపీవీ వైరస్ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2001నుంచి ఈ వైరస్ ఉన్నట్లుగా తెలిపారు. ఇప్పటివరకు ఏపీలో ఎలాంటి హెచ్‌ఎంపీవీ కేసులు నమోదు కాలేదన్నారు. అక్యూట్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ లాంటి శ్వాసకోశ వ్యాధులు, ఇన్‌ఫ్లూయెంజా లాంటి కేసుల్లో అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. మైక్రోబయాలజిస్ట్‌లు, పీడియాట్రిషియన్లు, పల్మనాలజిస్టులు, ప్రివెంటివ్ మెడిసిన్ నిపుణులతో టాస్క్ ఫోర్స్ కమిటీని నియమించాలని సీఎం ఆదేశించారు. హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టాస్క్ ఫోర్స్ నుంచి సలహాలు తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. ఈ వైరస్ సీజనల్ వ్యాధిగా సంక్రమిస్తున్నప్పటికీ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ఐసీఎంఆర్ అధీకృత వైరాలజీ ల్యాబ్‌లను సిద్ధం చేయాలని సూచించారు. వైరస్ టెస్టింగ్ కిట్లను కూడా సిద్ధం చేసుకోవాల్సిందిగా సూచించారు. తక్షణమే 3 వేల టెస్టింగ్ కిట్లను తెప్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఔషధాల లభ్యతపైనా సీఎం ఆరా తీశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4.5 లక్షల ఎన్95 మాస్కులు, 13.71 లక్షల ట్రిపుల్ లేయర్డ్ మాస్కులు, 3.52 లక్షల పీపీఈ కిట్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో వీటి సరఫరాను పెంచాలని సీఎం ఆదేశించారు. శానిటైజర్లను, ఔషధాలను సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బోధనా సుపత్రుల్లో 20 పడకల ఐసోలేషన్ వార్డులు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు సీఎంకు తెలిపారు. ఆక్సిజన్ సరఫరా, లిక్విడ్ ఆక్సిజన్ సప్లై పైపులైన్లకు సంబంధించి అన్ని ఆస్పత్రుల్లో మాక్ డ్రిల్ నిర్వహించాల్సిందిగా సీఎం ఆదేశించారు. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రజలు కనీసం 20 సెకండ్లపాటు సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ వినియోగించాలని సూచించారు.

# సహజీవన సంసారాల్లో

# మునిగి తేలుతున్న

# యువభారతం !



నేటి భారత యువతలో కూడా సహజీవన సంస్కృతి పెరుగుతున్నట్లు, యువతలో దాని పట్ల సానుకూల భావాలు చిగురిస్తున్నట్లు తెలుస్తున్నది. సహజీవన విధానం భారత్‌లో చట్ట వ్యతిరేకం కానప్పటికీ, సామాజిక అంగీకారం లేకపోవడం, సహజీవన పద్ధతిని దురాచారంగా కూడా పరగణించడం జరుగుతుంది. భారత్‌లో సహజీవనం చేస్తున్న జంటను చులకనగా చూడడం, వివక్ష చూపడం, సామాజిక వ్యతిరేకతను ఎదుర్కోవడం కొనసాగుతోంది. భారతంలో మూడు ముళ్లు పడక ముందే 18 ఏళ్లు పైబడిన జంట అంగీకారంతో సహజీవన సంసారాలకు సంబంధించిన నిర్దిష్టమైన చట్టాలు కూడా లేకపోవడం విశేషం. 'ఏక పత్ని వ్రతం'తో పాటు 'ఏక పతి వ్రతం' పునాదుల మీద పెరిగిన భారతీయ పౌర సమాజం సహజీవన సంసారాలను తీవ్రంగా వ్యతిరేకించడం చూస్తున్నాం. ఆధునిక డిజిటల్ యుగపు భారత యువతలో రోజు రోజుకు, ముఖ్యంగా మహానగరాల్లో సహజీవన సంసారాలు పెరుగుతున్నాయని, సగానికి పైగా యువత వీటిని అంగీరిస్తున్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లోని ముంబాయి మహానగరం సహజీవన సంసారాలకు కేంద్రంగా నిలుస్తున్నది. సహజీవనానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదా అనుమతులు అవసరం లేదని, విడిపోవు సందర్భాల్లో విడాకులు తీసుకోవడం లాంటి ప్రస్తావన ఉండదని తెలుసుకోవాలి. సహజీవనం చేసిన యువ జంటలు అధిక శాతం వరకు వివాహాలు కూడా చేసుకున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. భారత మహానగరాల్లో 50 శాతం వరకు యువత సహజీవన బాటన నడుస్తున్నారని తెలుస్తున్నది.

సహజీవన సంసారాలు పెరుగులకు కారణాలు:

విరాట్ కోహ్లీ–అనుష్క శర్మ, అమీర్ ఖాన్–కిరణ్ రావ్, సైఫ్ అలీ ఖాన్–కరీనా కపూర్, జాన్ అబ్రహమ్–బిపాసా బసు, బోను కపూర్–శ్రీదేవి లాంటి పలువురు బాలీవుడ్ జంటలు సహజీవనం చేసిన తర్వాతనే వివాహం చేసుకున్నారని మనకు తెలుసు. దినదినం సహజీవన సంబంధాలు పెరగడం, నేటి పౌర సమాజం కూడా నెమ్మదిగానైనా వాటిని అంగీకరించడం జరుగుతున్నది. నేటి డిజిటల్ యువత పెళ్లికి ముందే సహజీవన సంసారాలకు మొగ్గు చూపడానికి ప్రధాన కారణాలుగా వారి మధ్య అభిరుచుల ఏకీకరణ స్పష్టత, ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే వివాహం చేసుకోవడానికి నిర్ణయం తీసుకోవడం, ఇద్దరి మనోభావాలను అర్థం చేసుకోవడం, ఆర్థిక సమస్యలను అధిగమించడం, భావోద్వేగ సమతుల్యతల సాధన, గృహ సంబంధ పనులను పంచుకోవడం, పెళ్లి చేసుకోకుండానే శారీరక మానసిక అనుభవాలను స్వంతం చేసుకోవడం, వివాహం చేసుకోవడానికి ఇష్టపడని యువత సహజీవన పద్ధతులను ఆచరణలో పెట్టడం, పిల్లల్ని కనడం/పెంచడం భారం అనుకునే యువత, లైంగిక వాంఛలను మాత్రమే తీర్చుకోవడం, పెళ్లికి పూర్వం ఒకరినొకరు అర్థం చేసుకోవడం, ప్రేమతో సహజీవనం చేసి పెళ్లితో ముగింపు పలకడం లాంటి పలు అంశాలను పేర్కొనవచ్చు.

సహజీవన సంసారాలు – చట్ట అంగీకారాలు:

భారత రాజ్యాంగ ఆర్టికల్ 21 ప్రకారం పౌరులకు స్వేచ్ఛగా జీవించే హక్కుతో పాటు వ్యక్తిగత స్వేచ్ఛ కూడా కల్పించబడిందని, దీని ప్రకారం సహజీవనం నేరంగా పరిగణించబడదని సుప్రీమ్ కోర్టు కూడా పేర్కొనడం విశేషం. అదే విధంగా 2005 గృహ హింస చట్టం ప్రకారం కూడా సహజీవన సంబంధాలను "గృహ సంబంధాలుగానే (డొమెస్టిక్ రిలేషన్‌షిప్)" చూడాలని నిర్ణయించింది. చట్ట పరిధిలో సహజీవనం చేసిన యువతి కూడా కొన్ని ప్రత్యేక సందర్భాల్లో భరణం లేదా మెయిన్‌టెనెన్స్ పొందే హక్కు కూడా ఉంటుందని తెలుపుతున్నది. సహజీవనం చేసిన జంటకు జన్మించిన సంతానానికి ఆస్తి హక్కులు సంక్రమిస్తాయని తెలుస్తున్నది. సహజీవనం చేస్తున్న జంటను వారి తల్లితండ్రులు కూడా విడదీయలేరని చట్టం పేర్కొంటున్నది. సహజీవనం చేసిన జంటకు చట్టం ఎలాంటి రక్షణ కల్పించకపోవడంతో వివాహిత యువతులకు కల్పించిన చట్ట రక్షణలు వీరికి వర్తించవు. సహజీవన జంట మధ్య విభేదాలు వచ్చినపుడు వెంటనే వారు విడిపోయి తమ తమ జీవితాలను కొనసాగించే వెసులుబాటు మాత్రం ఉన్నది. దీర్ఘకాలం పాటు సహజీవనం చేయడం, పౌర సమాజంలో ఆ జంట కలిసి తిరగడం, ఇద్దరికీ 18 ఏండ్లకు పైగా వయస్సు ఉండడం, పెళ్లి అయిన జంట వలె లైంగిక సంబంధాలను కలిగి ఉండడం, ఇద్దరి ఆదాయాలను కలిపి ఖర్చు చేయడం, గృహ సంబంధ పనుల్లో పరస్పరం సహాయం చేసుకోవడం, ఇద్దరు తమ హక్కులు బాధ్యతలను పంచుకోవడం, సంతానాన్ని కనడం లాంటి ప్రత్యేక సందర్భాల్లో సహజీవనాన్ని కూడా వివాహం జరిగినట్లుగానే భావించాలని పేర్కొనడం జరుగుతోంది.

సహజీవనం, డేటింగ్ సంస్కృతులు ఒకటేనా!

18 ఏండ్లు దాటిన ఒక యువతి, ఒక యువకుడు పెళ్లికి ముందు ఒక అంగీకారానికి వచ్చి ఒకే ఇంట్లో కలిసి జీవించడం, ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి దీర్ఘకాలం పాటు జంటగా జీవించడాన్ని 'సహజీవనం లేదా లివ్–ఇన్ రిలేషన్‌షిప్' అని పిలుస్తాం. సహజీవనంలో ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకొని ఇష్టపడిన తర్వాత పెళ్లి కూడా చేసుకోవడం జరుగుతుంది లేదా ఇద్దరి అలవాట్లు/ అభిరుచులు/ ఆచారాలు/ జీవనశైలి/ ఆలోచనలు కలువవని నిర్ణయించుకున్నపుడు ఆ సహజీవన జంట విడిపోయి స్వేచ్ఛగా బతకడానికి నిర్ణయించుకుంటారు. సహజీవన సంసారాల్లో యువ జంట లైంగిక సంబంధాలను కూడా కొనసాగించవచ్చు. డేటింగ్ అనే ఆచారం 1 – 3 మాసాల స్వల్పకాలం పాటు ఇద్దరు కలిసి తిరగడం, వేరు వేరు ఇండ్లల్లో జీవిస్తున్నప్పటికీ కలిసి తిరుగుతూ అన్ని రకాలుగా ఒకరినొకరు అర్థం చేసుకునే ప్రయత్నంగా భావించాలి. ఒక ఆహార పదార్థాన్ని ఎలా ఉందో రుచి చూసినట్లు, ఇద్దరి మధ్య సంబంధాన్ని కూడా డేటింగ్‌తో కొద్ది సమయంలోనే తెలుసుకోవడం జరుగుతుంది. డేటింగ్‌లో జంట లైంగిక సంబంధాలను తప్పనిసరిగా పెట్టుకోవాలనే నియమం లేకపోయినప్పటికీ అదే ప్రధాన అంశంగా కూడా తీసుకోబడుతున్నది. డేటింగ్ సంబంధాన్ని సీరియస్‌గా కూడా తీసుకోవలసిన పని లేదు. అది ఒక తేలికైన స్వల్పకాలిక సంబంధం కూడా అయి ఉండవచ్చు. ఇద్దరిలో ఒకరు యువతి, మరొకరు యువకుడు కావచ్చు లేదా ఒకే లింగానికి చెందిన జంట కూడా డేటింగ్ చేయవచ్చు. జంట ఒక మంచి స్నేహితులుగా కలిసి తిరగడాన్ని కూడా డేటింగ్‌గా భావించవచ్చు. డేటింగ్ చేసిన జంట కొంతకాలం తర్వాత సహజీవనం లేదా వివాహ మండపానికి కూడా దారి తీయవచ్చు.

ప్రేమ వివాహాలు అన్ని కొనసాగడం లేదని, పెద్దలు కుదుర్చు వివాహాలు కూడా విడాకుల వరకు వస్తున్నాయని గమనించి, భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ, పెళ్లంటే ఒక జంట మాత్రమే ఒక్కటి కావడం కాదని, రెండు కుటుంబాల కలయికగా వివాహాన్ని చూస్తున్న పౌర సమాజంలో జీవిస్తున్నామని తెలుసుకుంటూ నేటి యువత పాశ్చాత్య పోకడలను గుడ్డిగా అనుకరించకుండా తమ జీవితాలకు పెళ్లితో చక్కటి శాంతియుత కుటుంబ నిర్మాణ పరిష్కారం ఇవ్వాలని కోరుకుందాం. ప్రేమించిన వ్యక్తిని నేరుగా వివాహం చేసుకోవడం ఉత్తమమని, సహజీవన సంసారం మాత్రం చక్కటి పరిష్కారం కాదని తెలుసుకుందాం. నేటి యువత సీతారాములను ఆదర్శ జంటగా తీసుకోవాలని, అందమైన జీవిత భాగస్వామికి అందరి సమక్షంలో మూడు ముళ్లు వేయాలని ఆశిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

# సిఎం పదవి కోసం ఎవ్వరినీ ప్రాధేయపడలేదు.

### ఆనాటి ఘటనలను మరోమారు గుర్తు చేసుకున్న కిరణ్ కుమార్




నెల్లూరు: తనకు ముఖ్యమంత్రి పదవి ఎలా వచ్చింది అనే విషయంపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి, ప్రస్తుత బీజేపీ నేత నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు . నెల్లూరు జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. ఈ సందర్భంగా వివిధ అంశాలపై మాట్లాడారు.. నేను ముఖ్యమంత్రి పదవి ఎవరినీ అడగలేదు అన్నారు.. అందుకోసం ఎవరికీ కనీసం కప్పు టీ కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు.. కానీ, పదవి వచ్చినప్పుడు ప్రజలకు ఎలా మేలు చేయాలనేది ఆలోచించాను.. అంతేకాదు.. ప్రజలకు మేలు చేయాలనే తలంపుతోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని చెప్పుకొచ్చారు.. ఇక, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి చాలా సార్లు చెప్పాను.. వాళ్లు వినకపోవడంతోనే నేను మీడియా ముందుకు వచ్చాను అంటూ గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు..మరోవైపు.. ప్రధాని నరేంద్ర మోడీని మూడు నెలల ముందు కలిసి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది అన్నారు కిరణ్‌కుమార్.. ఇప్పటికీ కృష్ణా జలాలకు సంబంధించి ఇరు రాష్ట్రాలకూ సమస్య ఉందన్న ఆయన.. ఆంధ్రప్రదేశ్ కు పోలవరం ఒక వరం. పోలవరం పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి. 23 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 7 లక్షల 20 వేల ఎకరాల కొత్త ఆయకట్టు, 900 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి పోలవరంతోనే సాధ్యం అవుతుందన్నారు.. పక్క రాష్ట్రాలతో త్వరగా ఒప్పందాలు పూర్తి చేసుకోవాలని సూచించారు.. కృష్ణా జలాల్లో ఏపీ, తెలంగాణాలకు జరిగిన అన్యాయంపై నేను సీఎంగా ఉన్నప్పుడు సుప్రీంకోర్టులో స్టే తెచ్చాం అని గుర్తు చేసుకున్న ఆయన.. ఆ స్టే ఇప్పటికీ అలాగే ఉందన్నారు.. ఇద్దరు ముఖ్యమంత్రులు కలిసికట్టుగా కృష్ణా జలాల వినియోగంపై శ్రద్ధ పెట్టాలి. అమరావతిని త్వరగా పూర్తి చేసుకోవాలి. ఎంత వేగంగా అభివృద్ధి చేస్తే, అంతకంటే వేగంగా నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్దంగా ఉందన్నారు.. ఏపీ అప్పుల మయంగా మారింది.. అభివృద్ధిలో బాగా వెనుకపడ్డాం అని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్న ఆయన.. జమిలి ఎన్నికల బిల్లుతో పాటు మరిన్ని బిల్లులకు పార్లమెంట్ ఆమోదం పొందాల్సి ఉందన్నారు.. కరోనా వంటి గడ్డు పరిస్థితుల వల్ల స్టాక్ మార్కెట్లు కూడా ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి.. ఇప్పుడు సెన్సెక్ పెరుగుతోందన్నారు.. మరోవైపు, వైఎస్ జగన్ కు బీజేపీ సపోర్టు చేస్తుందని అనడం సరికాదని హితవు చెప్పారు.. అది కోర్టుల్లో ఉన్న వ్యవహారం. సీబీఐ, ఈడీ, కోర్టులకు సంబంధించినది. ఏడాదిలోపే విచారణ పూర్తి కావాల్సి ఉన్నా, ప్రజాస్వామ్యంలో లొసుగుల వల్ల జాప్యం జరుగుతుండవచ్చు అన్నారు.. ఇక, బీజేపీ రాష్ట్రంలో బలోపేతం అవుతోందనే నమ్మకాన్ని మాజీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి వ్యక్తం చేశారు..

# హీరో విశాల్ ఆరోగ్యంపై పుకార్లు

### వైరల్ ఫీవర్‌తో ఇబ్బందిపడుతున్నారన్న వైద్యులు

చెన్నై: హీరో విశాల్ ఆరోగ్యంపై ఆదివారం సాయంత్రం నుంచి పలు కథనాలు చక్కర్లు కొడుతోన్న విషయం తెలిసిందే. 'మదగజరాజ' ప్రెస్‌మీట్‌లో ఆయన వణుకుతూ కనిపించడం అభిమానులను ఆందోళనకు గురి చేసింది. ఆయనకు ఏమైంది? అని అందరూ మాట్లాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలియజేసేలా హెల్త్ రిపోర్ట్‌ను విశాల్ టీమ్ విడుదల చేసింది. ఆయన వైరల్ ఫీవర్‌తో ఇబ్బందిపడుతున్నారని.. వైద్యులు బెడ్ రెస్ట్ సూచించినట్లు రిపోర్ట్‌లో రాసి ఉంది. విశాల్ హీరోగా సుందర్.సి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మదగజరాజ'. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ కథానాయికలుగా నటించారు. దాదాపు 12 ఏళ్ల తర్వాత ఈసినిమా విడుదలవుతోంది. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం సాయంత్రం చెన్నైలో ఈవెంట్ నిర్వహించారు. ఇందులో విశాల్, ఖుష్బూ, సుందర్.సితోపాటు చిత్ర సంగీత దర్శకుడు విజయ్ ఆంటోనీ పాల్గొన్నారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. సినిమా గురించి విశాల్ మాట్లాడుతున్న సమయంలో ఆయన చేతులు వణుకుతూ కనిపించాయి. ఆయన ఒకింత నీరసంగా ఉన్నారు. అక్కడే ఉన్న యాంకర్ మాట్లాడుతూ.. విశాల్ తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారని చెప్పింది. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. విశాల్‌కు ఏమైంది? అంటూ స్థానిక, ఆంగ్ల పత్రికల్లోనూ వార్తలు వచ్చాయి. దీనిపై అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. గెట్ వెల్ సూన్ అంటూ పలువురు పోస్టులు పెట్టారు.



# తుది ఓటరు జాబితా ప్రచురణ



**ఆసిఫాబాద్, జనవరి 06 నినాదం న్యూస్ :** ఎస్.ఎస్.ఆర్.-2025లో భాగంగా జిల్లాలోని 3 శాసనసభ నియోజకవర్గాలకు చెందిన తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా నూతన ఓటరు, మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి ముసాయిదా జాబితా ప్రచురణ, ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించి, పరిష్కరించి భారత ఎన్నికల సంఘం అనుమతి పొంది తుది ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని తెలిపారు. తుది జాబితా ప్రకారం 002-చెన్నూర్ (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గంలో 96 వేల 964 మంది పురుషులు, 99 వేల 49 మంది మహిళలు, 7 మంది ట్రాన్స్జెండర్లు, 8 మంది ఎన్.ఆర్.ఐ., 141 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, 003-బెల్లంపల్లి (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గంలో 88 వేల 109 మంది పురుషులు, 90 వేల 286 మంది మహిళలు, 13 మంది ట్రాన్స్జెండర్లు, ఇద్దరు ఎన్.ఆర్.ఐ., 178 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, 004 - మంచిర్యాల శాసనసభ నియోజకవర్గంలో 1 లక్షా 39 వేల 306 మంది పురుషులు, 1 లక్షా 42 వేల 421 మంది మహిళలు, 26 మంది ట్రాన్స్ జెండర్లు, 26 మంది ఎన్.ఆర్.ఐ., 364 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3 శాసనసభ నియోజకవర్గాలలో 3 లక్షల 24 వేల 379 మంది పురుషులు, 3 లక్షల 31 వేల 756 మంది మహిళలు, 46 మంది ట్రాన్స్ జెండర్లు, 39 మంది ఎన్.ఆర్.ఐ.లు, 683 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. తుది ఓటరు జాబితాను జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు, తహశిల్దార్, రాజస్వ మండల అధికారుల కార్యాలయాలు, సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రమాదాల నివారణకు డివైడర్ల మధ్యలో చెట్లను తొలగించాలి





**జమ్మికుంట, జనవరి 6(నినాదం న్యూస్):** జమ్మికుంట హుజరాబాద్ ప్రధాన రహదారి పై ఉన్న రోడ్డు డివైడర్ మధ్యలో ఉన్న కోనో కార్పస్ చెట్ల ద్వారా ఎవరికి లాభం లేదని పైగా అడ్డదిడ్డంగా పెరిగిన చెట్లతో ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే వాటిని తొలగించాలని సంబంధిత అధికారులు స్పందించాలని జమ్మికుంట వైశ్య సంఘం పట్టణ మాజీ అధ్యక్షులు బచ్చు శివకుమార్ ఒక ప్రకటనలో కోరారు.హుజురాబాద్ రోడ్డులో ఉన్న డివైడర్ల లో పెద్ద వృక్షాలుగా మారిన చెట్లను తొలగించాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ స్పందించాలని జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య మాజీ అధ్యక్షుడు బచ్చు శివకుమార్ తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఉదయం ఆదిత్య బార్ దగ్గర జరిగిన యాక్సిడెంట్ లో డివైడర్ల లో పెద్ద చెట్లు ఉండటం వలన వచ్చిపోయే వెహికల్స్ కనబడక యాక్సిడెంట్లు జరుగుచున్నాయని అన్నారు.. రోడ్డు దాటే వాళ్లకు కనపడక పోవడంతో చూసుకోకుండా యాక్సిడెంట్లు జరుగుతున్నవని, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండడానికి వీలైనంత త్వరగా రోడ్డు డివైడర్లలో ఉన్న చెట్లని తొలగించాలని కోరారు..

## మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 6 (నినాదం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన రైతు భరోసా హామీ మేరకు రైతులకు 12,000 రూపాయలు రైతు భరోసా, భూమిలేని రైతు కూలీలకు 12,000 రూపాయలు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,రేషన్ కార్డుల మంజూరు ఈ నెల 26 తేదీన చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రత్నాకర్,జావేద్ అక్రమ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,సేవాదళ్ సంతోష్,బొబ్బిలి రామకృష్ణ, ఈసా, అబ్దుల్ అజీజ్,అపర్ణ , తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అవార్డు గ్రహీత ను సన్మానించిన బిజెపి శ్రేణులు



**సుల్తానాబాద్, జనవరి 06 (నినాదం న్యూస్):** డాక్టరేట్ అవార్డు గ్రహీత పల్లె క్రాంతి రాజును పట్ట ణ బిజెపి శ్రేణులు ఘనంగా సన్మానించారు. బిజె పి పట్టణ ప్రధాన కార్యదర్శి గజభింకర్ పవన్ అ ధ్వర్యంలో శాతవాహన విశ్వ విద్యాలయం ఫార్మ సీ కళాశాల సహాయ ఆచార్యులు పల్లె క్రాంతి రా జును హైదరాబాద్ లోని జెఎన్టీయూ ఆచార్యులు జి.కృష్ణ మోహన్ పర్యవేక్షణలో ఎఫెక్ట్ ఆఫ్ మొ మోర్డీకాచారన్షియా ఆన్ ఫార్మకో కైనెటిక్స్ అండ్ ఫార్మాకో డైనమిక్స్ ఆఫ్ ఓరల్ హైపో గ్లైసిమిక్ డ్ర గ్స్ ఇన్ డయాబెటిక్ ర్యాట్స్ అనే అంశంపై పరి శోధనకు గాను డాక్టరేట్ అవార్డు అందుకున్న సం దర్భముగా బిజెపి శ్రేణులు సన్మానించారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు కూకట్ల నాగ రాజు, కందునూరి కుమార్, ఎనగందుల సతీష్, కోయల్కర్ నాగరాజు, పోచంపల్లి ఈశ్వర్ తది తరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీల పట్టివేత...



**మంథని జనవరి 6 (నినాదం న్యూస్):** ఓవర్ లోడ్ తో ఇసుక తరలిస్తున్న లారీలను సోమవారం పట్టుకున్నట్టు ముత్తారం తహసీల్దార్ సుమన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఖమ్మంపల్లి గ్రామ పరిధిలోని తాడిచెర్ల బ్లాక్ 1, బ్లాక్ 2, లో తనిఖీ లు చేపట్టారు. ఈ తనిఖీల్లో 6 లారీలు అధిక లోడుతో వెళుతున్నట్టు గుర్తించి ముత్తారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆయన వెంట నాయబ్ తహశీల్దార్, షఫీ, గిర్దావర్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## నేటి నుంచే టేకుర్తి మోడల్ స్కూల్ లో ప్రవేశాలకు దరఖాస్తులు

### -పాఠశాల ప్రిన్సిపల్ డి ఐలయ్య



**జమ్మికుంట, జనవరి 6 (నినాదం న్యూస్):** 2025 - 26 విద్యా సంవత్సరానికి ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు నేటి నుంచి ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ డి. అయిలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల ఆరవ తేదీ నుండి ఫిబ్రవరి 28 వరకు ఈ అవకాశం ఉంటుందన్నారు. ఆరో తరగతిలో 100 సీట్లకు,ఏడు నుండి పదవ తరగతిలో మిగిలిన ఖాళీలకు ఇల్లందకుంట, జమ్మికుంట మండలాల లోని విద్యార్థులు అప్లై చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో విశాలమైన తరగతి గదులలో, డిజిటల్ బోర్డు ల ద్వారా విద్యా బోధన ఉంటుందన్నారు. ఆధునిక వసతులతో కూడిన సైన్స్ ల్యాబ్ లు ఉన్నాయని, 9, 10వ తరగతి చదివే బాలికలకు హాస్టల్ వసతి కలదని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ,పిహెచ్, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు 125 రూపాయలు, ఓసి విద్యార్థులు 200 రూపాయలు ఫీజుగా చెల్లించి %ట్జుూ:నో//వశ్రీఖఅస్త్రుఖుఎం.ఎన్ర్ర.ౖశ్రీఱ.అఱ% ద్వారా అప్లై చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13 న ఉంటుందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో

# వ్యాపారికి గాయాలు



**జమ్మికుంట, జనవరి 6 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణానికి చెందిన మంచాల సతీష్ అనే వ్యాపారికి హనుమకొండ జిల్లా హసన్ పర్తి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలైనట్లు సమాచారం. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం హసన్పర్తి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సతీష్ కు తీవ్ర గాయాలయ్యాయని మెరుగైన వైద్యం కొరకు హైదరాబాదులోని కిమ్స్ హాస్పిటల్ కు తరలించి వైద్యం అందిస్తున్నట్లు తెలిసింది. ప్రమాదం ఎలా జరిగిందో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మనకు మనమే పోటీ.. సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు!



గ్రేటర్ హైదరాబాద్ లో రెండవ అతిపెద్ద ఫ్లై ఓవర్ ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఆరాంఘర్ నుండి జూ పార్క్ వరకు నిర్మించిన ఈ అతి పెద్ద ఫ్లైఓవర్ నిర్మాణంతో హైదరాబాద్ నగరవాసుల ట్రాఫిక్ సమస్యకు చెక్ పడుతుందని భావిస్తున్నారు. ఆరాంఘర్ ఫ్లై ఓవర్ ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్మించిన ఈ ఫ్లై ఓవర్ ను నేడు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి ఈ ఫ్లైఓవర్ ద్వారా బెంగళూరు హైవే కు ట్రాఫిక్ అంతరాయం తగ్గుతుందని పేర్కొన్నారు. ఆరాంఘర్ ఫ్లైఓవర్ ను స్థానిక ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులతో కలిసి ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మనకు మనమే పోటీ అని నిరూపించుకున్నాం : సీఎం రేవంత్ గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో అతిపెద్ద ఫ్లై ఓవర్ పీవీ ఎక్స్ప్రెస్ వే ను నిర్మించుకున్నామని, మళ్లీ ఇప్పుడు రెండవ అతిపెద్ద ఫ్లై ఓవర్ ను నిర్మించుకొని మనకు మనమే పోటీ అని నిరూపించుకున్నామన్నారు. ఈ ఫ్లై ఓవర్ కు డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని సూచిస్తున్నానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తూ ముందుకు వెళుతుందని ఆయన తెలిపారు. రాజకీయాలు చేసేది అప్పుడే హైదరాబాద్ నగర అభివృద్ధికి మెట్రో విస్తరణ, మూసి పునరుజ్జీవం వంటి ప్రాజెక్టులు చేపట్టవలసిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తాము హైదరాబాద్ అభివృద్ధికి ఎవరితోనైనా కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి ఎంఐఎం ను కలుపుకొని ముందుకు వెళతామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాము రాజకీయాలు చేసేది ఎన్నికల సమయంలో మాత్రమేనని నగర అభివృద్ధిలో అందరితో కలిసి ముందుకు వెళ్తామన్నారు. అది పూర్తయితే తెలంగాణా పురోగతిలో దూకుడు ఇక తెలంగాణ రాష్ట్రంలో రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే అభివృద్ధిలో తెలంగాణ మరింత ముందుకు దూసుకు వెళుతుందని రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఓల్డ్ సిటీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి ఇది ఓల్డ్ సిటీ కాదు ఒరిజినల్ సిటీ.. ఒరిజినల్ హైదరాబాద్ అంటూ వ్యాఖ్యానించారు. మీర్ ఆలం ట్యాంక్ పై కేబుల్ బ్రిడ్జి నిర్మించి పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. "కేంద్రానికి కృతజ్ఞతలు చెప్తూనే.. ప్రధాని మోదీకి సీఎం రేవంత్ వినతుల వెల్లువ!" అభివృద్ధికి సిద్ధంగా ఉన్నాం త్వరలోనే గోషామహల్ ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధికి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పనులు పూర్తి చేసే బాధ్యత ఇక్కడ ప్రజాప్రతినిధులు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## మనిషి ఊపిరి బిగపట్టి ఎంతసేపు ఉండవచ్చో తెలుసా..?

మనిషి ఎంతసేపు ఊపిరి బిగపట్టుకోవచ్చు అనేది వ్యక్తి నుండి వ్యక్తికి, వయస్సు, ఆరోగ్యం, శారీరక స్థితి, శిక్షణ మొదలైన అనేక కారకాలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, ఒక ఆరోగ్యవంతమైన వ్యక్తి కొన్ని నిమిషాలు ఊపిరి బిగపట్టుకోవచ్చు.తరచూ ఊపిరి బిగపట్టే వ్యాయామాలు చేసే వారు, ధ్యానం చేసే వారు ఎక్కువ సేపు ఊపిరి బిగపట్టుకోవచ్చు.పిల్లలు, యువకులు వయసు ఉన్నవారి కంటే ఎక్కువ సేపు ఊపిరి బిగపట్టుకోవచ్చు.గుండె, ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నవారు తక్కువ సేపు మాత్రమే ఊపిరి బిగపట్టుకోవచ్చు. నీటిలో మునిగిపోయినప్పుడు, లేదా ఆక్సిజన్ తక్కువగా ఉన్న ప్రదేశంలో ఉన్నప్పుడు మనం స్వయంగా ఊపిరి బిగపట్టుకోవడానికి ప్రయత్నించవచ్చు. సాధారణంగా: సగటు వయస్కుడు: కొన్ని సెకన్ల నుండి ఒక నిమిషం వరకు ఊపిరి బిగపట్టగలడు. శిక్షణ పొందిన వ్యక్తులు: ప్రాణాయామం లేదా ఫ్రీడైవింగ్ వంటి శిక్షణ పొందిన వ్యక్తులు కొన్ని నిమిషాల వరకు ఊపిరి బిగపట్టగలరు.

### కాంగ్రెస్ ప్రజా పాలన

# ప్రభుత్వంలో అవినీతికి ఆస్కారం లేదు

**జమ్మికుంట, జనవరి 6 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ఉద్యోగుల నియామకాలు బదిలీలు వంటి అంశాలు పారదర్శకంగా ఉంటాయని వీటిల్లో ఎలాంటి పైరవీలు ఉండవని టీపీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, కొంతమంది ప్రభుత్వంలోని పెద్దల పేరు చెప్పి ఉద్యోగాలు ఇప్పిస్తామని బదిలీలు చేపిస్తామని ఖర్చుల పేరుతో ఇతర ముఖ్యమైన నాయకులకు డబ్బులు ఇవ్వాలని చెప్పి నియోజకవర్గంలో డబ్బులు వసూలు



చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని వారు పద్ధతి మార్చుకోకపోతే భవిష్యత్తులో పార్టీ తీసుకునే చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇందిరమ్మ గృహాలు ఇతర పథకాల పేరుతో ఎవరు మిమ్మల్ని మభ్యపెట్టిన నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. ప్రభుత్వ పథకాలైన ఉద్యోగాలైన పారదర్శకంగా న్యాయబద్ధంగా జరుగుతాయని ఇందులో ఎలాంటి పైరవీలకు తావు లేదని ఎవరైనా మిమ్మల్ని ఇలాంటి విషయాల్లో ఇబ్బందులు పెట్టిన మభ్య పెట్టాలని చూసిన అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు.

## ఆక్టివ్‌లైఫ్ ఫిజియోథెరపీ నిర్వహించిన ఉచిత ఫిజియోథెరపీ శిబిరం

**కరీంనగర్, జనవరి 6(నినాదం న్యూస్ ) :** గురు గోవింద్ సింగ్ జీ జయంతి సందర్భంగా గోబింద్‌నగర్ గురుద్వారా సాహెబ్, కరీంనగర్ లో ఆక్టివ్‌లైఫ్ ఫిజియోథెరపీ ఆధ్వర్యంలో ఉచిత ఫిజియోథెరపీ శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరానికి మంచి స్పందన లభించగా, 100 మందికి పైగా వ్యక్తులు ఫిజియోథెరపీ సేవల ద్వారా లబ్ధి పొందారు. ముఖ్యంగా మెడ నొప్పి, వెన్నునొప్పి,, కీళ్ల నొప్పులు వంటి సమస్యలకు పరిష్కారం చూపించబడింది.ఈ శిబిరం ద్వారా ప్రజల్లో ఫిజియోథెరపీ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, నొప్పుల నుంచి విముక్తి పొంది ఆరోగ్యకరమైన జీవనం సాగించేందుకు ప్రోత్సహించడమే లక్ష్యంగా చేపట్టబడింది.ఈ శిబిరాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన గురుద్వారా కమిటీ సభ్యులకు మరియు ప్రత్యేకంగా



హాజరైన ప్రతిఒక్కరికి ఆక్టివ్‌లైఫ్ ఫిజియోథెరపీ టీం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుంది.ఆక్టివ్‌లైఫ్ ఫిజియోథెరపీ మీ ఆరోగ్యం సంక్షేమం కోసం మా శ్రద్ధ వహించాలన్నారు.ఈ శిబిరంలో ప్రముఖ ఫిజియో థెరపిస్టులు సేవలు అందించారు. డాక్టర్ గురుప్రీత్ కౌర్ డాక్టర్ సాయి ప్రణయ్,డాక్టర్ సాయి కిరణ్,డాక్టర్ మౌనికా,డాక్టర్ అక్షిత పాల్గొన్నారు.

## మనం నిత్యం తినే ధాన్యాన్ని ఎలా పండిస్తారో తెలిపేందుకే పొలంబాట

**సుల్తానాబాద్ డిసెంబర్ 06( నినాదం న్యూస్):** మనం నిత్యం తినే ధాన్యాన్ని రైతు ఎలా పండిస్తా రో తెలిపేందుకే పొలంబాట కార్యక్రమాన్ని నిర్వ హించామని వివేకానంద పాఠశాల డైరెక్టర్ భూసా రపు రవీందర్ అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని వివేకనందపాఠశాల విద్యార్థులు సో మవారం పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనంనిత్యం తినే ధాన్యా న్ని రైతులు



ఎలా పండిస్తున్నారని తెలిపేందుకే వి ద్యార్థులను నేరుగా పంట పొలాల వద్దకు తీసుకెె ళ్లి వారి పడుతున్న కష్టాన్ని ప్రత్యక్షంగా చూపిం చ డం జరిగిందన్నారు.రైతులు చేసే పనితీరును వి ద్యార్థులతో కలిసినాట్లు వేయడం, ఎరువు చల్ల డం పై అవగాహన కల్పించామన్నారు.ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొ న్నారు.

## ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించడం అభినందనీయం

**కోదాడ, జనవరి 6(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలో కార్పొరేట్ స్థాయి, ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించేందుకు రేస్ కళాశాలను స్థాపించడం నిజంగా అభినందనీయమని కోదాడ పట్టణ సిఐ టి .రాము పేర్కొన్నారు. సోమవార రేస్ కళాశాలలో కళాశాలకు సంబంధించిన బ్రోచర్ ను ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత



స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను తక్కువ ఫీజుకు అందించడం నిజంగా అభినందించాల్సిన విషయం అన్నారు. గతంతో పోలిస్తే చాలా వరకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా కోదాడలోని రేస్ కళాశాల చదివేందుకు సిద్ధమవుతున్నారన్నారు. జాతీయస్థాయిలో ర్యాంకుల సాధిస్తున్న రేస్ కళాశాల భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎయిర్ ఫ్రైడ్ కోకోనట్ ష్రింప్

కావలసిన పదార్థాలు

మైదాపిండి: అర కప్పు, మిరియాల పొడి: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, బ్రెడ్ పొడి: ఒక కప్పు, ఎండు కొబ్బరి తురుము: అర కప్పు, గుడ్లు: రెండు, పచ్చి రొయ్యలు: ఒక కప్పు, మయోనీజ్: అర కప్పు, స్పైసీ చిల్లీ సాస్: ఒక టేబుల్ స్పూన్, థాయ్ స్వీట్ చిల్లీ సాస్: ఒక టేబుల్ స్పూన్.

తయారీ విధానం

ఒక పెద్ద గిన్నెలో మైదాపిండి, ఉప్పు, మిరియాల పొడి వేసి కలపాలి. మరో గిన్నెలో కొబ్బరి తురుము, బ్రెడ్ పొడి వేసి కలపాలి. మూడో గిన్నెలో గుడ్ల సొన వేయాలి. ఇప్పుడు శుభ్రం చేసుకున్న ఒక్కో రొయ్యను ముందుగా పిండి, తర్వాత కొబ్బరి మిశ్రమం, చివరగా గుడ్డు సొనలో ముంచి పక్కనపెట్టాలి. వాటన్నిటినీ ఎయిర్ ఫ్రైయర్ బాస్కెట్‌లో పెట్టి, 400 డిగ్రీల దగ్గర ఉడికించాలి. దానికి 10-12 నిమిషాల సమయం పడుతుంది. వీటిని మయోనీజ్, చిల్లీ సాస్ మిశ్రమంతో నంజుకుని తింటే రుచిగా ఉంటాయి. చక్కని సాయంకాల ఫలహారం ఇది.



# లెమన్ చికెన్ లాలీపాప్

**తయారీకి కావలసిన పదార్థాలు**

చికెన్ లాలీపాప్: ఒక కిలో, పసుపు: అర టీ స్పూన్, కారం: రెండున్నర టేబుల్ స్పూన్లు, అల్లం-వెల్లుల్లి పేస్ట్: ఒక టేబుల్ స్పూన్, గుడ్డు: ఒకటి, మక్కజొన్న పిండి: రెండు టేబుల్ స్పూన్లు, మైదా పిండి: మూడు టేబుల్ స్పూన్లు, మిరియాలపొడి: ఒక టేబుల్ స్పూన్, నిమ్మరసం: పావు కప్పు, ఉల్లి ఆకుల తరుగు: అర కప్పు, ఆలివ్ నూనె: రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు: సరిపడా.

**తయారీ విధానం**

ఒక పెద్ద గిన్నెలో చికెన్ లాలీపాప్ ముక్కలు, పసుపు, కారం, ఉప్పు, అల్లం-వెల్లుల్లి పేస్ట్, గుడ్డు సొన, మిరియాల పొడి, నిమ్మరసం కలపాలి. అందులోనే మక్కజొన్న పిండి, మైదాపిండి వేసి ముక్కలకు పట్టేలా కలపాలి. వీటిని పావుగంటసేపు పక్కనబెట్టి, తర్వాత నూనెలో వేయించాలి. ఆపైన వాటిపై కొద్దిగా నిమ్మరసం, ఉల్లి ఆకుల తరుగు చల్లి సర్వ్ చేసుకోవాలి.

# పులగం తయారు ఎలా?

**తయారీకి కావలసిన పదార్థాలు**

బియ్యం: ఒక కప్పు, పెసరపప్పు: అరకప్పు, ఉల్లిగడ్డ: ఒకటి, టమాట: ఒకటి, పచ్చిమిర్చి: ఆరు, మిరియాలు: అర టీస్పూన్, ఆవాలు, జీలకర్ర: ఒక టీస్పూన్ చొప్పున, పసుపు: పావు టీస్పూన్, నూనె: రెండు టేబుల్ స్పూన్లు, కరివేపాకు: రెండు రెబ్బలు, ఉప్పు: తగినంత.

**పులగం తయారీ విధానం**

బియ్యం, పెసరపప్పు కడిగి విడివిడిగా గంటసేపు నానబెట్టుకోవాలి. కుక్కర్‌లో నూనె వేసి.. వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, మిరియాలు, తరిగిన ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి, కరివేపాకు వేయాలి. బాగా వేగాక పసుపు కలపాలి. నానబెట్టిన పెసరపప్పు, బియ్యం, తగినంత ఉప్పు జోడించి రెండు నిమిషాలు బాగా కలిపి మూడు కప్పుల నీళ్లుపోసి.. మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికిస్తే నోరూరించే పులగం సిద్ధం.



# మసాలా మ్యాకరోని

**కావలసిన పదార్థాలు**

మ్యాకరోని: ఒక కప్పు, నూనె: రెండు టేబుల్ స్పూన్లు, వెల్లుల్లి: నాలుగు రెబ్బలు, జీలకర్ర: అర టీస్పూన్, పచ్చిమిర్చి: రెండు, ఉల్లిగడ్డ: చిన్నది, పసుపు: చిటికెడు, చిన్నగా తరిగిన టమాట, క్యాప్సికం ముక్కలు: రెండు టేబుల్ స్పూన్ల చొప్పున, మిరియాల పొడి, గరం మసాలా, జీలకర్ర పొడి: పావు టీస్పూన్ చొప్పున, కారం: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, కొత్తిమీర తురుము: కొద్దిగా.

**తయారీ విధానం**

ముందుగా మ్యాకరోనీని పది నిమిషాలు ఉడికించి నీళ్లు వంచి పెట్టుకోవాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి నూనె వేడయ్యాక జీలకర్ర, చిన్నగా తరిగిన వెల్లుల్లి, పచ్చిమిర్చి, ఉల్లిగడ్డ ముక్కలు వేయాలి. బాగా వేగాక టమాట ముక్కలు జోడించి రెండు నిమిషాలు మూతపెట్టి మగ్గించాలి. పసుపు, మిరియాల పొడి, గరం మసాలా, కారం, జీలకర్ర పొడి, ఉప్పు, క్యాప్సికం ముక్కలు కలిపి ఒక కప్పు నీళ్లుపోసి ఉడికించాలి. మిశ్రమం ఉడుకుతుంటే మ్యాకరోని వేసి నీరు ఇగిరిపోయే వరకు కలుపుతూ వేయించాలి. చివరగా కొత్తిమీర చల్లుకుని దించుకుంటే కారంకారంగా నోరూరించే మసాలా మ్యాకరోని సిద్ధం.





# ఈ అనుభవం నాకు పూర్తిగా కొత్తది..

## చిట్‌చాట్‌లో అంజలి

గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ గేమ్‌ఛేంజర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. గేమ్ ఛేంజర్ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా మీడియాతో చిట్ చాట్ చేసింది అంజలి. గేమ్ ఛేంజర్ సినిమా విశేషాలు అంజలి మాటల్లోనే..

పార్వతి పాత్ర కోసం ప్రత్యేకం ఏం ప్రిపేర్ కాలేదు. పాత్ర సస్పెన్స్, ట్విస్టులతో సర్‌ప్రైజింగ్‌గా ఉండాలని శంకర్ సార్ కోరుకున్నారు. అందుకే నేను ఎక్కువగా ఆలోచించడం లేదా చెప్పడం మానేశాను. బిగ్ స్క్రీన్‌పై ప్రేక్షకులు తాజా అనుభూతి పొందుతారు. సినిమా పూర్తి చేసిన తర్వాత కూడా ఆ పాత్ర చాలా రోజులపాటునాతోనే ఉండిపోయింది.

ఈ పాత్ర ప్రపంచం, అనుభవం నాకు పూర్తిగా కొత్తది. నటులుగా నిజజీవిత పరిస్థితులను ఉదాహరణగా తీసుకుంటాం. కానీ పార్వతి పాత్ర కోసం ఎలాంటి రెఫరెన్స్ తీసుకోలేదు. నా పాత్ర ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఉండేందుకు చాలా కృషి చేయాల్సి వచ్చింది. శంకర్ సార్ ఇచ్చిన ఇన్‌పుట్స్ నా పాత్రను అర్థం చేసుకునేందుకు చాలా ఉపయోగపడ్డాయి. అయితే టీజర్, ట్రైలర్‌లో కావాలనే ఈ విషయాన్ని రివీల్ చేయలేదు. అప్పన్న, పార్వతి అనుబంధం సినిమాకు మెయిన్ హైలెట్‌గా నిలువబోతుంది. ప్రేక్షకులు ఖచ్చితంగా వాళ్లిద్దరి కథతో ప్రేమలో పడతారు.

సోయగం
Soyagam